వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 22 అక్టోబర్ 2022

సమాజంలో ప్రతిఒక్కరికి వైద్యసేవలు అందించాలన్నదే సిఎం లక్ష్యం : ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త

సమాజంలో ప్రతిఒక్కరికి వైద్యసేవలు సకాలంలో అందించాలన్న ఉద్దేశ్యంతోనే విలేజ్ క్లీనిక్, 104 ఫ్యామిలి ఫిజిషియన్ వాహనాలు ఏర్పాటుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకొన్నారని మేడా మల్లికార్జునరెడ్డి పేరొ 8న్నారు. శుక్రవారం ములక్కాయలపల్లెలో మిల్క్ బల్క్ సెంటర్‌ను, డిజిటల్ గ్రంధాలయం పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం హస్తివారిపల్లెలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక గదులను ప్రారంభించారు. 104 వాహనాని 2 ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి 2 వేల మంది జనాభాకు సచివాలయ పరిధిలో ఒక మెడికల్ ఫిజిషియన్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళి, సర్పంచ్ వెంకటరాజు, ఎంపిటిసి అలగనూరు బాబు, న్యాయవాది నాగా సుధాకర్‌రెడ్డి, సింగన్న రాజు రాము, రాజు రవి, విశ్రాంత ఎస్ఐ రఘు, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంబెల వేణుగోపాల్‌రెడ్డి, ఆకేపాడు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం అందిస్తాం : జెసి

పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్త:

మదనపల్లె తిరుపతి మధ్య నిర్మితమవుతున్న ఎన్‌హెచ్ 71లో భూములు కోల్పోతున్న రైతులకు గతంలో కంటే మెరుగైన పరిహారం అందిస్తామని అన్నమయ్య జిల్లా జాయంట్ కలెక్టర్ తమీమ్ అన్సారీ పేర్కొన్నారు. మండలపరిధిలో ఎన్‌హెచ్ 71 నిర్మాణంలో భూములు కోల్పోతున్న రెండవ విడత రైతులతో శుక్రవారం తహశీల్దారు కార్యాలయంలో సమావేశమైయ్యారు. ఈసంధర్భంగాఈ ఆమె మాట్లాడుతూ గతంలో కంటే మెరుగైన పరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఇదివరకే ఎన్‌హెచ్ అధికారులు మార్కింగ్ ఇచ్చిన స్థలాల యజమానులు తమ రికార్డులతో తహశీల్దారు కార్యాలయంలో సంప్రదించాలన్నారు. 14-03-2022 నాటికంటే మూడేళ్ల ముందు ఉన్న మార్కెట్ విలువ సబ్ రిజిస్ట్రార్‌లోని బేసిక్ విలేవ ఆధారంగాఈ భూమి విలువ లెక్కిస్తారని ఆమె రైతులకు వివరించారు. అందుబాటులో ఉన్న దొడ్డిపల్లె, గూడరేవుపల్లె, వేపులబైలు, బోడుమల్లువారిపల్లె గ్రామాలకు చెందిన 30 మంది రైతులతో సంప్రదింపులు జరిపారు. అంతకు ముందు జేసీ బోడుమల్లువారిపల్లె, వేపులబైలు గ్రామాలల పరిధిలో ఉన్న ఎన్‌హెప్‌లైన్‌మెంటును పరిశీలించారు.

జిల్లాలో అన్ని రంగాల సర్వతోముఖాభివృద్ధి కృషి చేస్తాం

వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వ సభ్య సమావేశం

జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాధరెడ్డి, కలెక్టర్లు విజయ్‌రామరాజు, గిరిషా పిఎస్.

కడప, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేకూర్చే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని.. జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి, వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజులు సంయుక్తంగా పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి అధ్యక్షతన వైఎస్ ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష, జేసీ సీఎం సాయికాంత్ వర్మ, హాజరు కాగా ఎమ్మెల్సీలు రామచంద్రయ్య, రమేష్ యాదవ్, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రా రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి, జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో తొలుత జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా, రూపొందించడానికి జిల్లా ప్రజా పరిషత్ ద్వారా కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ప్రజా పరిషత్ సభ్యులు, జిల్లా అధికారులు అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తూ జిల్లా అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించి ప్రగతిపథంలో పయనించేలా శాయశక్తులా కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా ఇటీవల ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాలుగా అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. జెడ్పి సర్వ సభ్య సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ ప్రదానంగా జిల్లాలో అధిక వర్షాలతో జిల్లాలో ఉల్లి పంట రైతులు వేంపల్లి, వీరపనాయిన పల్లి, ఖాజీపేట, చక్రాయపేట మండలాల్లో అధికంగా నష్టపోయి మొలకలెత్తాయని ఉల్లి రైతులను అన్ని విధాలుగా ఆదుకునే విదంగా కార్యాచరణ రూపొందించి తీర్మానం చేయాలని కోరారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఉల్లి రైతులకు మేలు కలిగేలా చూస్తామన్నారు. అలాగే జిల్లాలోని నష్టపోయిన ఉల్లి రైతుల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పరిషత్ చైర్మన్ తీర్మానం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే రైతులను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రైతులు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు మద్దతు ధర (మినిమం సపోర్ట్ ప్రైస్) అందించడం నిజంగా గొప్ప విషయం అన్నారు. వైఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు సభలో సభ్యులు లేవనెత్తిన ఉల్లి రైతుల సమస్యలపై మాట్లాడుతూ అధికంగా కురిసిన వర్షాలతో జిల్లాలో నష్టపోయిన ఉల్లి రైతుల పంటలను ప్రభుత్వ ఆదేశాల మేరకు గణన చేసి నష్ట పరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలపై అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పలువురు జడ్పిటిసి, ఎంపిటిసి లు లేవనెత్తిన పలు అంశాలకు కలెక్టర్ విపులంగా వివరించారు. జేసీ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో సి.హెచ్.సి ఏరియా, జిల్లా హాస్పిటల్‌లలో ఎక్కడా ఖాళీలు లేకుండా వాక్ ఇన్ ఇంటర్వ్యూ లు నిర్వహించి స్పెషలిస్ట్ డాక్టర్లను నియమిస్తామన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా అధికారులు పనిచేయాలని కోరారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల నష్టపోయిన ఉల్లి రైతులకు ఆదుకోవాలని దీనిపై జిల్లా పరిషత్ తీర్మానం చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ పథకంలో భాగంగా 104 సర్వీసులు గ్రామీణ ప్రాంతానికి వచ్చి ఆరోగ్య సేవలు అందిస్తే బీపీ, షుగర్ సంబంధిత వ్యాదులతో బాధపడుతున్న వృద్ధాప్యంలో ఉన్న వారందరికీ ఉపయోగపడుతుందని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఇందులో భాగంగా జిల్లాలో విద్యారంగలో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అనంతరం అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించారు. వీటితో పాటు జిల్లాలోని 549 పంచాయతీల్లో గ్రామీణ నీట సరఫరా, పారిశుద్ధ్య శాఖ పరిధిలో.. 6,715 చేతిపంపులు, 2,772 రక్షిత మంచినీటి పథకాలు, 15 బహుళ గ్రామ పథకాలు నిర్వహణలో ఉన్నాయన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా 2024 నాటికి అన్ని గ్రామీణ ప్రాంతాల్లో 100% నివాసాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా.. 96.76% పురోగతిని సాధించడం జరిగిందన్నారు. వాటర్ గ్రిడ్ లో భాగంగా రూ.460 కోట్ల వ్యయంతో పులివెందుల నియోజకవర్గ ప్రజలకు త్రాగునీరు అందించే లక్ష్యంతో.. చిత్రవతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా ఏడాదికి 0.87 టీఎంసీల నీటిని వినియోగించే... ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పలువురు ఎంపిటిసిలు, జెడ్పిటిసీ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పొలాల్లోకి వెళ్లేం దుకు సరైన రహదారులను ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ కేంద్రా ల్లో, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సదుపాయాలు, డాక్టర్ల నర్సుల కొరతను తీర్చాలని సభాముఖంగా వివరించారు చివ రిగా సమావేశంలో అజెండాలో అంశాలను, సభ్యులు లేవనెత్తిన అంశాలను నమోదుచేసిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తాము ని జెడ్పి చైర్మన్ సర్వ సభ్య సమావేశంలో తీర్మానించారు. అలాగే కొన్ని అంశాలను ప్రభుత్వానికి నివేదించేందుకు సభాము ఖంగా ఆమోదం తెలుపుతూ ముసాయిదాను విడుదల చేయడమైనది. ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

జగనన్న హౌసింగ్ లేవుట్‌లలో మౌళిక వసతులు కల్పించాలి

-జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

రాయచోటి.అక్టోబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ లేవుట్‌లలో వెంటనే అధికారులు చర్యలు తీసుకుని మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న హౌసింగ్ లేవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలకు అవసరమయిన నీటి వసతి కల్పించాలని అలాగే ఇసుక సిమెంట్ సమస్య రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. నీటి సమస్య వల్ల చాలా చోట్ల ప్రాసెస్ తగ్గిందన్నారు. పబ్లిక్ హెల్త్ అధికారులు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డిఈ సతీష్, ఏఈలు కావ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత భవన నిర్మాణాలలో నిర్లక్ష్యం చూపరాదు..

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తమ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణలపై సంబందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లు, రైతుభరోసా కేంద్రాలు, బిఎంసియుల నిర్మాణాలలో నిర్లక్ష్యం చూపకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆయన ఆశయమన్నారు. కావునా భవన నిర్మాణాలు అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని రోజు రోజుకు పురోగతి కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ సురేష్‌కుమార్, డిఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌లు త్యాగధనులు

-జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు

రాయచోటి.అక్టోబర్ 21 ప్రభాతవార్త

ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలస్ మేర్కొని శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తు ఎండ వాన పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలసి జరుపుకునే పండగ, పబ్బాలని కూడా త్యాగించి ప్రజల కోసం జీవించి మరణించే వీరులు పోలీస్‌ల ప్రాణాలను పణంగా పెట్టే త్యాగదనులని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ కొనియాడారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం సందర్భంగా శుక్రవారం ఉదయం జిల్లా పోలీస్ పెరేట్ మైదానంలో సాయుధ పోలీస్‌ల గౌరవ వందనం స్వీకరించి అమరులైన పోలీస్ వీరులకు ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, అడిషనల్ ఎస్పీ డా.రాజ్ కమల్.అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, అడిషనల్ ఎస్పీ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గిరీష మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్‌లను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల సంస్కరణ దినంగా జరుపుకుంటున్నాము, పోలీస్‌ల త్యాగ నిరతి అమో ఘమయినది. పోలీస్‌లు లేని సమాజాన్ని ఎవరు ఏ మాత్రం ఊహించలేరు. ఏ వ్యవస్థ అయినా సాఫీగా నడవాలంటే పోలీస్‌ల పాత్ర ఎంతో కీలకమన్నారు. సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీస్‌లు. మనిషికి అత్యంత విలువయినది ప్రాణం. అలాంటి ప్రాణాన్ని త్యాగం చేయడమన్నది అత్యు న్నతస్థాయి త్యాగం పోలీస్‌లు దేశం కోసం రాష్ట్రం, ప్రజల కోసం వారి విలువయిన ప్రాణాలు అర్పిస్తున్నారు. ఉమేష్‌చం ద్ర లాంటి పోలీస్ త్యాగాలను గుర్తించి ఆ త్యాగ మూర్తులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం. ఎల్లవేలల మన కోసం పని చేసేది పోలీస్ వ్యవస్థ అని పేర్కొన్నారు. ప్రతి అభివృద్ధి వెనుక పోలీస్ శాఖ ఉంటుంది. ప్రాణాలు పోతున్నా ఉద్యోగ ధర్మం చేస్తూ ముందుకు పోవడం గర్వకారణమన్నారు. వారి త్యాగాల గురించి ఈ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా ఒక్క నిమిషం ఆలోచించి గుర్తించినా పోలీస్‌లు సంతోషిస్తారు. ప్రతి సంవత్సరం పోలీస్‌ల అమరవీరుల దినోత్సవం రోజు ఆయన మాటలను గుర్తించుకుంటూ అమరులయిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ త్యాగాలు చేసిన అమరులకు జోహార్లు అర్పిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ పోలీస్‌లు త్యాగనిరతికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీస్‌ల అమరవీరుల దినంగా పరిగణిస్తున్నాము. దేశ భద్రత కోసం పగలనకా రేయనకా విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్లు అధికారలు విధులను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా వారు తమ ప్రాణ త్యాగాలను, సేవలను సింహవలోకనం చేసుకుంటూ సేవల అర్థాన్ని పర

రెండు బైకులు ఢీ : ముగ్గురు విద్యార్థులు దుర్మరణం

మూడు కుటుంబాల్లో విషాదాన్ని నింపిన ఘోర రోడ్డు ప్రమాదం

- మరో యువకుడికి తీవ్ర గాయాలు

కడప క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త:

కడప నగరంలోని రిమ్స్ రహదారిలో గురువారం రాత్రి 11.30 గంటల సమయంలో స్పిరిట్ కళాశాల సమీపం మలుపు వద్ద రెండు బైక్‌లు పరస్పరం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నాలుగో యువకుడికి తీవ్ర గాయాలై రిమ్స్‌కు తీసుకొచ్చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కడపనగరంలోని ప్రభుత్వ హోమియోపతి కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న బాబునూరి భవానీ శంకర్(21) మొదటి సంవత్సరం చదువుతు న్నాడు. అతని సీనియర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్ దొడియం జాఫర్ బాషా(22)లు గురువారం రాత్రి రిమ్స్‌కు వెళ్లి తిరిగి స్కూటలో కడప నగ రంలోకి బయలుదేరారు. కడపలోని జుమ్మామసీదు వీధిలో నివాసం ఉంటున్న నాగబాల సాయికృష్ణ(22) అనే యువకుడు తన అవ్వ గారి ఊరి యువకుడు ఎలక్ట్రీషియన్ పని చేసే షేక్ హుసేన్(21)ను తమ ఇంటి వద్దకు పిలిపించాడు. ఇద్దరు కలిసి రిమ్స్ వైపు బయలుదేరారు. సంఘటన స్థలానికి చేరుకేనే సరికి రెండు బైక్‌లు వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన చోటే సాయికృష్ణ, హోమియో వైద్య విద్యార్థి భవానీశంకర్‌లు అక్కడి కక్కడే మృతి చెందారు, షేక్ హుసేన్ తీవ్ర గాయాలతో ప్రస్తుతం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనలో మృతుల బంధువులు రోదనలు రిమ్స్ మార్చురీ వద్ద మిన్నంటాయి. ప్రమాదకరమైన మలుపు, అతి వేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రిమ్స్ సీఐ సదాశివయ్య తెలిపారు.

పోలీసుల సేవలు అజరామరం : స్ఫూర్తి దాయకం

- దేశరక్షణలో సైనికులు, ప్రజాస్వామ్య శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అభినందనీయం

కడప క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త:

శాంతిభద్రల పరిరక్షణలో నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.సోలమన్ రాజు కొనియాడారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పించారని, రపాణ త్యాగం చేసిన అమరులైన పోలీసులకు నివాళి అర్పించారు. ప్రజల క్షేమం కోసం త్యాగాలు చేసిన వారిని ఎప్పటికీ మరువలేమన్నారు. శుక్రవారం నగరంలోని పోలీసు పెరేడ్ మైదానంలో నిర్వహించిన స్మృతి పరేడ్‌కు ఎస్పీ అన్బురాజన్‌తో పాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సోలమన్‌రాజు, కలెక్టర్ విజయరామరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్, ఎస్పీలు పుష్పగుచ్చాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సోలమన్‌రాజు, జిల్లా ఎస్పీ, కలెక్టర్లు మాట్లాడుతూ పోలీసు యూనిఫాంకు సమాజంలో అత్యంత గౌరవం ఉందన్నారు. పోలీసు శాఖలో విధులు సంక్లిష్టంగా ఉంటాయన్నారు. దేశానికి సైనికులు, పోలీసు వ్యవస్థ రెండు కళ్లు లాంటివని, కళ్లు బాగున్నప్పుడే సమాజం సురక్షితంగా ఉంటుందన్నారు. దేశంలోని అంతర్గత శాంతిభద్రతల సంరక్షణకై పోరాడుతూ ప్రజలు ప్రశాంతంగా జీవించేలా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, డీజీపీ నేతృత్వంలో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ ఏడాది కాలంలో జిల్లాలో 12 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించి, తిలకించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా పరేడ్ మైదానంలో జిల్లా పోలీసు శాఖ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు సాధించిన విజయాలకు సంబంధించి ఛాయా చిత్రాలతో కూడిన ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎస్పీ అన్బురాజన్, కలెక్టర్ విజయరామరాజు దగ్గరుండి ఛాయా చిత్రంకు సంబంధించి వివరాలను విశదీకరించారు. అలాగే పోలీసులు వినియోగించే ఆయుధాల ప్రదర్శన 'ఓపెన్ హౌస్'ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్‌లు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి, జెసి సాయికాంత్‌వర్మ, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణ కుమార్, ఏఆర్ డీఏఎస్పీ రమణయ్య, కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, దిశ పోలీసు స్టేషన్ డీఎస్పీ వాసుదేవన్, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ సుధాకర్, డీటీసీ డీఎస్పీ రమణకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్ర, ఆర్ఐలు శ్రీనివాసులు, మహబూబ్‌బాషా, జార్జి, వీరేష్, సోమశేఖర్ నాయక్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, నగరంలోని సీఐలు, ఎస్సైలు, అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ పాలనలో ఇంటింటా సంతోషం

ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి టౌన్.అక్టోబర్ 21 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం జగన్ పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతుండటం వలన ఇంటింటా సంతోషం ఉందని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డు 9వ సచివాలయ పరిధిలోని సుబ్బారెడ్డి వీధి, చలపతి కోళ్లఫారం వీధి, మహబూబ్‌బాష వీధి, రాయలబేకరీ వీధులలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆ వీధులలో ప్రతి ఇంటా పర్యటించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశబెట్టిన సంక్షేమపథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయా లేదా అన్న విషయాలను ప్రజలతో నేరుగా చర్చించారు. సీఎం జగన్ అమలు చేస్తున్న వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, పెన్షన్ పెంపు, ఫీజు రియంబర్స్‌మెంట్, యువతకు ఉపాధి, వైఎస్సార్ ఆసరా, బీసీ సంక్షేమం, నాయిబ్రాహ్మణులు, టైలర్‌లుకు, రజకు లకు ఆర్థిక సాయం, మత్స్యకారుల చేయూత, చేనేత కార్మి కులకు చేయూత, కాపునేస్తం వంటి కార్యక్రమాలు ఆయా లబ్దిదారులకు చెందుతున్నాయా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు చేరలేదని తమ దృష్టికి వస్తే వెంటనే స్థానిక అధికారులతో చర్చించి వెంటనే వచ్చే విధంగా ఏర్పాటు చేశారు. జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను 95 శాతానికి పైగా హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, స్థానిక కౌన్సిలర్ మడితాటి సరోజమ్మ, కోడిశ్రీనివాసు

సమస్యల పరిష్కారానికే జగన్ ప్రభుత్వం కృషి

పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వార్త IIIవ పేజీలో

రాష్ట్రంలోనే ఆదర్శంగా కడప జిల్లా అభివృద్ధికి కృషి

-డిఆర్‌సి సమావేశంలో పురపాలక శాఖ మంత్రి ఆధి మూలపు సురేష్

కడప, అక్టోబర్ 20, ప్రభాతవార్త:

అభివృద్ధి సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళ లాంటివని పురపాలక శాఖ మంత్రి ఆధి మూలపు సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో కలెక్టర్ విజయరామరాజు అధ్యక్షతన అన్ని శాఖ అధ

ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటించండి

పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్తత:

ప్రభుత్వ సంక్షేమ అభివద్ధి పథకాల అమలులో పారదర్శకత పాటించాలని పీలేరు పంచాయతీ కారయదర్శులకు అన్నమయ్య జిల్లా రాయచోటి డీఎల్‌పీఓ మల్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుతెన్నులపై శుక్రవారం ఆయన పీలేరు ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్నమయ్య జిల్లా ఇతర మండలాలకంటే పీలేరులో ప్రథమ స్థానంలో ఉందన్నారు. పథకాల లబ్దిదారుల ఎంపిక అమలులో పారదర్శకత పాటిస్తూ ఆ స్థానాన్ని పటిష్టం చేసుకోవాలన్నారు. తమకు కేటాయించిన విధులలో నిర్లక్ష్యం ప్రదరి ంచకుండా వందశాతం సాధించాలన్నారు. కార్య మ్రంలో డాక్టర్ మురళీ మోహన్‌రెడ్డి, కార్యదర్శులు రెడ్డిప్రసాద్, హరిఅయ్యప్ప పాల్గొన్నారు.

శ్రీసద్గురు పుల్లయ్య స్వామి 73వ ఆరాధన ఉత్సవాలు

పెండ్లిమర్రి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

వైఎస్ఆర్ కడప జిల్లాలోని పెండ్లిమర్రి గ్రామంలో వెలసిన శ్రీ సద్గురు పుల్లయ్య స్వామి 73వ ఆరాధన మహోత్సవాలు శుక్రవారం ప్రారంభ మయ్యా యని ఆలయ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం 8 గంటల నుంచి శ్రీ గణపతి పూజ, కలశం పూజ, చిరచర విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు, నైవేద్యం, మంగళహారతి సమర్పణ తదుపరి భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. 10 గంటల నుంచి భజన కార్యక్రమం జరిగిందని, మధ్యాహ్నం అన్నదానం, రాత్రి అన్నదాం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. శనివారం ఉదయం పంచామృతా భిషేకం, నైవేద్యం, జ్యోతి వెలిగించుట, మంగళహారతి తదుపరి భక్తాదులకు తీర్థ ప్రసాదాలు సమర్పించడం జరుగు తుందన్నారు. మల్లయ్య స్వామి దేవస్థానానికి స్థిర చరాస్తి లేనప్పటికీ గత 72 సంవత్సరాల నుంచి భక్తుల సహాయ సహకారాలతో నిత్య దూప దీప నైవేద్యాలు, ప్రతి సంవత్సరం జరుగు ఆరాధన తిరునాళ్లకు అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలిపారు. స్వామి వారి ఆరాధన మహోత్సవాల్లో పాల్గొని భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కార్య నిర్వాహకులు కర్ణాటి ఎర్రరెడ్డి కుటుంబ సభ్యులు కోరారు.

సచివాలయ సిబ్బందికి సోకాజ్ నోటీసులు

పెండ్లిమర్రి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయం ఉద్యోగులు సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు స్పందన కార్య క్రమం నిర్వహించాలని జిల్లాలోని ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పెండ్లిమర్రి ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ ఈ మేరకు అన్ని సచి వాలయాలను తనిఖీ చేశారు. శుక్రవారం కొత్త గంగిరెడ్డిపల్లె సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేయగా అక్కడ సచివాలయ సిబ్బంది స్పందన కార్యక్రమం నిర్వ హించకపోగా కార్యాలయంలో కూడా లేకపోవడంతో 8మందికి సోకాజ్ నోటీజులు జారీ చేశామన్నారు.

ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని నిరాహార దీక్ష

చిన్నమండెం, అక్టోబర్ 21ప్రభాతవార్త:

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని తహశీ ల్దార్ కార్యాలయం ఎదుట రాయచోటి తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల తెలుగు దేశం పార్టీ మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట షామియానా వేసి నరసింహారెడ్డి, షహాబుద్దీన్‌ఖాన్, బాసిత్ ఖాన్, మల్లికార్జున, హరి, మల్లు, నాగ భూషణ, తాజుద్దీన్ ఖాన్, వెంకటాద్రి, నజీర్, జయశంకర్, ఫతే ఖాన్, రవి, రాజారెడ్డి, రెడ్డెప్ప, చిన్నకృష్ణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభి మానులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. వారు మాట్లాడుతూ యూనివర్శిటీ కోసం రామారావు ఎంతో కృషి చేశారని అన్నారు. మళ్లీ ఆయన పేరు హెల్త్ యూనివర్శికి పెట్టె వరకు నిరసన కార్యక్రమాలు చేయబడ తామని తెలియజేశారు. నిరసనకు మండల తెలుగుదేశం శ్రేణులు సంఘీభావం తెలిపారు.

రాహుల్ గాంధీని కలిసిన డాక్టర్ అన్వర్

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 21ప్రభాతవార్త:

దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జాడోయాత్ర ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా ఆదోనిలో ప్రవేశించిన తరువాత ఆ పార్టీ రాష్ట్ర ప్రతినిధి పోరుమామిళ్ళకు చెందిన డాక్టర్ అన్వర్, రాహుల్ గాంధీని కలిశారు. రాహుల్ గాంధీతో యువత సమస్యలపై మాట్లాడి యువతకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని ఆయన్ను కోరారు. దానికి రాహుల్ గాంధీ సాను కూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీతో కలిసి భారత్‌జాడో యాత్రలో పాల్గొనడం సంతోషకంగా ఉందని అన్వర్ అన్నారు.

అభాగ్యునికి అంత్యక్రియలు

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 21ప్రభాతవార్త:

స్థానిక బస్టాండ్ ఆవరణంలో అభాగ్యుడైన యువకుడికి వివేకానంద ఫౌండేషన్ సేవా సంస్థ శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకుంది. గత కొన్ని నెలలుగా పట్టణంలో యాచించుకుంటూ జీవిస్తున్న బోగా చంద్రమోహన్ గురువారం సాయంత్రం పోరుమామిళ్ళ బస్టాండ్ ఆవరణం నందు మరణించాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు విచా రణ చేపట్టారు. మృతదేహం వద్ద లబించిన ఆధార్ కార్డు ద్వారా చంద్ర మోహన్ నెల్లూరు పట్టణానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. వారికి సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులు ఆ మృతదేహాన్ని తీసుకెళ్లడానికి ముందుకు రాలేదు. పోలీ సులు వివేకానంద ఫౌండేషన్ సంస్థకు సమాచారం ఇవ్వడంతో ఆ సంస్థ ప్రతి నిధురాలైన ముత్తముల రామతులసి తమ సంస్థ సభ్యులైన కర్నాటి మద్దిరెడ్డి, ప్రసాద్‌లతో కలసి మానవసేవ కొండా ఫణీంద్రారెడ్డి సహకారంతో సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు వెంకటేష్, రవితేజ పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా చంద్రమోహన్ ఎంటెక్ చదువు పూర్తి చేశాడు. త్రాగుడుకు బానిసై ఇలా భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నాడని అందుకే అతన్ని వారి కుటుంబ సభ్యులు తీసుకెళ్లడానికి నిరాక రించారని వారి బంధువులు తెలిపారు. చంద్రమోహన్ తండ్రి ఆర్ఐగా, తమ్ముడు డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ పట్టించుకోకపోవడం

పోలీసు ఆయుధాల ప్రదర్శనను తిలకించిన విద్యార్థులు

కడప క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్‌ను విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి ఆసక్తిగా తిలకించారు. పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వినియోగించే ఆయుధాలు, దస్తులు, పనిముట్లు, నేర దర్యాప్తు విధానం తదితర విషయాలను విద్యార్థులకు తెలియజేయడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారోత్సవాల్లో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు 21 నుంచి 31న ఏక్తా దివస్ వరకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. ప్రజల శ్రేయ స్సుకు, దేశరక్షణకు ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలను స్మరించు కుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

6వ వార్డులో నేడు గడప గడపకు

జమ్మలమడుగు, అక్టోబరు 21, ప్రభాతవార్త:

పట్టణంలోని 6వ వార్డులో శనివారం ఉదయం 6 గంటలకు నాగులకట్ట నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసీపీ కార్యాలయ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుంటారన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సేవలు సద్వినియోగం చేసుకోండి

సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా

పీలేరు, అకోటబర్ 21 ప్రభాతవార్త

ఫ్యామిలీ డాక్టర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి హబీబ్ బాషా, అన్నారు. శుక్రవారం రేగళ్లు పీహెచ్‌సీ ఆద్వర్యంఒల స్థానిక శ్రీనాథ పురం కాలనీలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాటత్మకంగా తీసుకువచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంఒ 67 రకాల మందులు 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రత్యేక నిపుణులైన టెలీమెడిన్ సేవలతో పాటు అవసరమైన రోగులకు రిఫరల్ సేవలు ఉంటాయని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్‌సేవలను సద్వినియోగం ఏసుకోవాలని కోరారు. కార్యమ్రంలో డాక్టర్ కార్తీక్ కుమార్, డాక్టర్ రాధామాధవి, సీహెచ్ఓ జయలక్ష్మీ, హెచ్ఈ ఉషా రణి సూపర్‌వైజర్లు మోహన్, జయలక్ష్మీ, నాయకులు కాలనీ చిన్నా, కళావతి పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటిసిని పరామర్శించిన రమేష్‌రెడ్డి

రామాపురం.అక్టోబర్ 21 ప్రభాతవార్త

రామాపురం మండలంలోని హసనాపురం పంచాయతీ యర్రంగా వాండ్లపల్లెకు చెందిన మాజీ జడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ ఆర్ రమేష్‌కుమార్ రెడ్డి శుక్రవారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, సహదేవ రెడ్డి, అమర్‌నాథ రెడ్డి, వాసుదేవరెడ్డి, పిచ్చిరెడ్డి, మణికంఠరెడ్డి, వాసుదేవుడు పాల్గొన్నారు.

వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ చోరీ

రామాపురం.అక్టోబర్ 21 ప్రభాతవార్త

కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కడవ కూటి వాండ్లపల్లెకు చెందిన మునపాటి రఘురామయ్య కు చెందిన వ్యవసాయం పొలంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం రాత్రి గుర్తు తెలియన వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్ ద్వంసం చేసి అందులోని వైర్లు చోరీ చేసినట్లు రైతు రఘురామయ్య శుక్రవారం ట్రాన్స్‌కో ఏఈ కి పిర్యాదు చేసినట్లు ఏఈ వరప్రసాదండ్డి తెలిపారు. ఈ విషయంపై స్తానిక ఎస్ఐ జయరాములుకు పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

42 మందికి వైద్య పరీక్షలు

రామాపురం.అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని కల్వనాయని చెరువులో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ నందు శుక్రవారం డా.విజయ్‌కుమార్ ఆద్వర్యంలో 42 మందికి పల్లె ఫ్యామిలీలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లో మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో నెలకు 26 రోజులు పల్లె పల్లెకు ఫ్యామిలీ డాక్టర్‌లు పర్యటించి రోగులకు ట్రీట్మెంట్ ఇచ్చి మందులు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఒక్కొక్క పంచా యతీలో నెలలో రెండు రోజులు మాత్రం వైద్య పరీక్షలు చేస్తామన్నారు. అనంతరం ఇంట్లో బెడ్ రెస్ట్ తీసుకుంటున్న వ్యక్తిని డాక్టర్, వైద్య సిబ్బంది ఇంటి వద్దకు వెళ్లి ఆయనకు ట్రీట్‌మెంట్ ఇచ్చి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో పూజలు

రాయచోటి టౌన్.అక్టోబర్ 21 ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో శుక్ర వారం ఘనంగా రాహుకాల పూజలను నిర్వహించారు. ఈ సదర్భంగా ఆలయ కమిటి చైర్మన్ పోలం రెడ్డి విజయ ఆలయ కార్యనిర్వహణాధికారి డి.వి. రమణా రెడ్డి ఆద్వర్యంలో ప్రధాన అర్చకులు కృష్ణయ్య స్వాముల వేదమంత్రోచ్చారణల మద్య శ్రీ భద్రకాళీ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి రాహుకాల పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు కన్నడ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యి శ్రీ భద్రకాళీ అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాహుకాల పూజల విశిష్టత గురించి భక్తులకు తెలియ జేసి తీర్ద ప్రసాదాలు అందజేశారు.

ఎవరైతే మాకేంటి.. మళ్లీ ద్వారకన్నే మా ఎమ్మెల్యే

– ములకల చెరువు మార్కెట్ కమిటీ చైర్మన్ రజని సురేంద్ర

తంబళ్లపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలో ప్రత్యర్థులు ఎవరైతే మాకేంటి నిస్వార్థంగా సేవ చేస్తున్న మా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తిరిగి ఎమ్మెల్యే కావడం ఖాయమని ములకల చెరువు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని సురేంద్ర ఘంటాపథంగా చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే తంబళ్లపల్లె నియోజకవర్గానికి ఎవ్వరికీ రానన్ని నిధులు ఎమ్మెల్యే రాబట్టి సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనదే అన్నారు. మల్లయ్యకొండ అభివృద్ధి, ముదివేడు, పిచ్చెలవాండ్లపల్లి ప్రాజెక్టు, ప్రతి గ్రామానికి రోడ్లు, అందరికీ ఇంటి స్థలాలు, పక్కా గృహాలు, కుల మతాలకతీతంగా అందించిన ఘనుడు ఆయనే అన్నారు. నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తంబళ్లపల్లె నియోజక వర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలకు సముచిత స్థానం కల్పించారని ఆయనకు రుణపడి ఉంటామని ఎవరెన్ని ప్రగల్భాలు పలికినా శూన్యమని రాబోయే ఎన్నికల్లో సైతం గత మెజార్టీని మించి గెలిపించుకుంటామని తెలిపారు.

గృహ నిర్మాణం మూడుబుట్టల విధానంపై అవగాహన

ప్రొద్దుటూరు అక్టోబర్ 21, ప్రభాతవార్త

పట్టణంలోని గృహ నిర్మాణ లబ్దిదారులకు ప్రతిఒక్కరూ ఇంటి నిర్మాణానికి ముందుకు వచ్చేలా, ప్రతి రోజూ యూజర్ ఛార్జీలు చెల్లించేలా ప్రజలకు అవ గాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ పివి రమణయ్య ఆర్పీలను ఆదేశించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం మెప్మా అధికారి కెజియా అధ్యక్షతన ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణం వేగవంతం చేసే దిశగా లబ్ది దారులకు అవగాహన కల్పిం చాలని తెలిపారు. యూజర్ చార్జెస్ రోజుకి రెండు రూపాయలు చొప్పున నెలకి ఆరవై రూపాయలు డబ్బులు చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదే శించారు. మూడు బుట్టల విధానం పై తడి చెత్త (పచ్చ రంగు బుట్ట), పొడి చెత్త (బ్లూ కలర్ బుట్ట), హానికారక వ్యర్థాలు (ఎరుపు రంగు బుట్ట) వేయాలన్ని ఆర్పీలకు చెప్పడం జగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ కమీష నర్ రంగా స్వామి, మెప్మా టీటీ కేజియా, రమణా రెడ్డి, ఆంజనేయులు, లావణ్య, నాగలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామాలలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

దువ్వూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరు గ్రామ సచివాలయం-2 పరిధిలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని డా.షమీరా ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని పెట్టిందని జనం ఆరోగ్యమే జగనన్న ఆశయం అనే విధంగా ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందుతాయన్నారు. 104 వాహనం ద్వారా వైద్య బృందం వైద్యసేవలు అందిస్తుందని గ్రామ స్థాయిలో 67 రకాల మందులతో పాటు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో విజయకుమారి, వైద్య సిబ్బంది శివరాం, మురళీధర్ పాల్గొన్నారు.

కెఓఆర్ఎంలో గ్లోబల్ వార్మింగ్‌పై పోస్టర్ ప్రజంటేషన్

కడప అక్టోబర్ 21, ప్రభాతవార్త

పంచ భూతాలు అనబడే భూమి, నీరు, ఆకాశం, గాలి, అగ్గి పై అందరికీ అవగాహన ఉండాలి అని అలాగే పర్యావరణంలోని నిర్ణయాత్మక అంశాలైన వీటిని పరిరక్షించే బాధ్యత మనందరిది అనే అంశం పై కడప కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈ రోజు గ్లోబల్ వార్మింగ్ పై పోస్టర్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉస్తుకథ తో పాల్గొని గ్లోబల్ వార్మింగ్ అంటే ఏమిటి అనే అంశం పై వివరించారు. అడవుల నరకివేత, భూమిని కాంక్రీట్ జంగిల్ గా మార్చుట, వాయు కాలుష్యము , నీటి వినియోగం పై నియంత్రణ లేక పోవుట,సారవంతమైన భూజలాలను వ్యర్థ పదార్థాల తో నిస్సారం చేయుట లాంటి కారణాలతో వాతావరణ మార్పులు చోటు చేసుకుంటున్నవని విద్యార్థులు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి అని తెలిపారు. ఈ కాంటెస్ట్‌లో మొదటి బహుమతిను బి తేజ ద్వితీయ బహుమతి ను హేమంత్ టీమ్ లు పొందాయి.

ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన వసంతకుమారి

పెండ్లిమర్రి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని ప్రకృతి వ్యవసాయం చేసే క్యాడర్ వెరిఫికేషన్ ఎక్స్‌టర్నర్ బృందం అడిషనల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వసంత కుమారి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పలు సలహాలు సూచనలను రైతులకు అందజేశారు. జిల్లా డీపీఎం కేటాయించిన టీఎం నెంబర్ 11 చేసే క్యాడర్ వెరిఫికేషన్‌ను పరిశీలించారు. అలాగే గొందిపల్లె గ్రామంలో ఐబీ ఐసీఆర్పీ కదిరి, దేవి, మరియు రాజేశ్వరి వేసిన పంటలను పరిశీలించి వారికి విత్తన గుళికలు డెమో చేసి వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి వసంతకుమారి వివరిం చారు. కార్యక్రమంలో ఎక్సటర్నరల్ టీంబృందం దామోధర్‌రెడ్డి, ఎంటీ ఎన్ఎఫ్, మల్లికార్జున, పుల్లయ్య, ఎంఏ మరియు మల్లికార్జున ఎల్2 ఐసీఆర్పీ మండల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేస్తున్న జగన్ సర్కార్

కడప కార్పొరేషన్, అక్టోబరు 21, ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు అన్ని రకాలుగా మేలు జరుగుతోందని 23వ డివిజన్ వైసీపీ ఇన్‌ఛార్జి తుంగా రవీంద్రారెడ్డి (ఐస్‌క్రీం రవి) అభిప్రాయపడ్డారు. అర్హులకు సంక్షే మ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. జగన్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందని కొనియాడారు. శుక్రవారం కడప నగరంలోని మురళీ థియేటర్ సర్కిల్‌లో 23వ డివిజన్ వైసీపీ ఇన్‌ఛార్జి జన్మదిన వేడుకలు నాగరాజుపేట యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యువత సందీప్ రాయల్, ఆదినారాయణ, శ్యాం ప్రదీప్‌ల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం మహిళా నాయకురాలు టీపీ వెంకట సుబ్బమ్మ ఆధ్వర్యంలో మహిళలు ఐస్ క్రీం రవికి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు పులి వెంకట సుబ్బమ్మ మాట్లాడుతూ ఐస్‌క్రీం రవి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో 23వ డివిజన్ కార్పొరేటర్ తుంగా విజయలక్ష్మి, వైసీపీ మహిళా నాయకురాలు మరియలు, తులసమ్మ, కృష్ణవేణి, సబీరా, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టపాసు దుకాణదారులు నిబంధనలు పాటించాలి

దువ్వూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త

ప్రభుత్వం ద్వారా లైసెన్సు పొంది టపాసులు అమ్మే వారు నిబంధనలు కచ్చితంగా పాటించాలని మండల తహసీల్దారు రమాకుమారి, ఎస్సై కేసీ రాజులు అన్నారు. శుక్రవారం పోలీసు స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేసిన టపాసుల దుకాణదారులను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిబంధనలు తప్పకుండా పాటించాలని లేదంటే టపాసులు సీజ్ చేస్తామన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్ ఉందని, దుకాణాలపైన విద్యుత్తు తీగలు ఉన్నాయని తద్వారా ప్రస్తుత దుకాణాలు తొలగించి 10 మీటర్ల వెనక్కి వెళ్లాలని పేర్కొన్నారు. దుకాణాలు అక్కడ ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని తహసీల్దారు అన్నారు. టపాసులు అమ్మే సమయానికి దుకాణాలను మార్చు కోవాలని పేర్కొన్నారు. లేనిచో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో కానీ, మండలంలో కానీ లైసెన్సు లేకుండా టపాసులు అమ్మితే చర్యలు తీసుకొని టపాసులు సీజ్ చేస్తామన్నారు.

ప్రభుత్వ భూములన్నీ రీసర్వే చేయాలి : కమిషనర్

ఎర్రగుంట్ల అక్టోబర్ 21, ప్రభాతవార్త

ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములన్నీ పక్కాగా రీ సర్వే చేయాలని మున్సిపల్ కమీషనర్ పగిడాల జగన్నాథ్ పేర్కొన్నారు.శుక్రవారం మున్సి పల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వేను సచివాలయ మరియు రెవెన్యూ సిబ్బంది సమన్వయం తో పూర్తి చేయాలన్నారు. వార్డు సచివాలయ పరిధిలోని ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి బౌండరీలు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే టిడ్కో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు సచివాలయ సిబ్బంది వీఆర్వోలు పాల్గొన్నారు.

టిడిపి శ్రేణుల సంబరాలు

పెద్దముడియం అక్టోబర్ 21, ప్రభాతవార్త

టిడిపి మాజీ ఎమ్మెల్యే జి శంకర యాదవ్‌కు మళ్లీ తంబళ్లపల్లె శాసనసభ నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా టికెట్ కన్ఫామ్ అయినట్లు టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ అన్నారు గురువారం పార్టీ కార్యకర్తలతో సంబరాలు జరుపుకున్నారు బస్టాండ్ కోడలిలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక కార్యకర్తలు అందరూ మండలంలో పార్టీ బలవృతానికి కృషి చేయాలని వైసిపి అరాచక బాలలపై ప్రజలు అవగాహన కల్పించాలని కోరారు మళ్ళీ జి శంకర్ ఎమ్మెల్యే చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

సంజన ఆచూకీపై దర్యాప్తు వేగవంతం చేయండి

బద్వేలు, అక్టోబరు 21 ప్రభాతవార్త :

పట్టణంలోని గోపిరెడ్డి పాఠశాలలో చదువుతున్న ఉప్పత్తివారిపల్లెకు చెందిన 7వ తరగతి విద్యార్థిని గాజుల వెంకట సంజన అదృశ్యంపై దర్యాప్తు వేగవంతం చేయాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు, తెలుగుదేశం నాయకులు ఆర్డీవో వెంకట రమణకు వినతి పత్రం అందించారు. వారం రోజుల నుండి అదృశ్యమైన సంజన ఇప్పటి వరకూ ఆచూకీ తెలియ రాదని, పోలీసులు కేసు నమోదు చేసి గాలిస్తున్నామని చెబుతున్నారే గానీ ఎక్కడ ఉందో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంజన అదృశ్యం కేసు విషయంపై ఇప్పటి వరకూ గోపిరెడ్డి పాఠశాల యా

తంబళ్లపల్లెలో టీడీపీ జెండా రెపరెపలాడిస్తాం

పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి

తంబళ్లపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త:

మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకొని తంబళ్ల పల్లెలో టీడీపీ జెండా రెపరెపలాడిస్తామని పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తంబళ్లపల్లి ఇన్‌ఛార్జి బాధ్యతలు జి.శంకర్ యాదవ్‌కు అప్పగించిన సుందర్భంగా క్రాస్ రోడ్డు ఎన్టీఆర్ చిత్రపటం ముందు పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తెదేపా విజయవానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా కష్ట పడాలని మనకు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ అమర్ రహే, చంద్ర బాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి నాయుడు, సీనియర్ నాయకులు బేరి శ్రీని వాసులు, మాజీ ఎంపీటీసీ చలపతినాయుడు, తాతిరెడ్డి, మండల తెలుగు యువత అధ్య క్షుడు గంగరాజు, నియోజకవర్గ కార్యదర్శి మదన్‌మోహన్ ఉపాధ్యక్షులు నరసిం హులు, మహిళా నాయకులు సిద్దమ్మ, మ్యూజికల్ శివ, గోపి దిన్నె, సుదాకర్ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ ద్వారా సత్వర వైద్యం

– డా.నిరంజన్ కుమార్‌రెడ్డి

తంబళ్లపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ల ద్వారా మారుమూల గ్రామాలలోని నిరు పేద రోగులకు సత్వర వైద్యం అందిం చడమే లక్ష్యమని డా.నిరంజన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కోసువారిపల్లెలో విలేజ్ క్లినిక్ వాహనాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కోసువారిపల్లె, కన్నెమడుగు పంచాయతీల్లో 104 డా.నాగరాజు, సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఈ వైద్య సేవలు నెలకు ఒక రోజు నిర్దేశించిన ప్రాంతంలో ఉదయం నుంచి మధ్యా హ్నం వరకు ఓపీ చికిత్సలు అనంతరం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వైద్య సేవలు అందించడం వారి కర్తవ్యం, ఈ వాహనంలో హెల్త్ ప్రొవైడర్, సీహెచ్‌వో, ఏఎన్ ఎం, 104 సిబ్బంది, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. వీరు 67 రకాల మందులు, 14 రకాల పరీక్షలు నిర్వహిస్తారు. గర్భిణీలు, బాలింతలు వవైద్యం, నవజాత శిశువులు సంరక్షణ సేవలు, పిల్లలకు సంబం ధించిన వైద్యం, గుండె, కిడ్నీ, క్యాన్సర్, థైరాయిడ్ తదితర రోగాలకు అక్కడి క్కడే వైద్యం అందించ నున్నట్లు ఎపీహెచ్‌ఈవో వెంకటరమణ తెలిపారు. ఉదయం నుంచి సుమారు 70 మందికి వైఎస్ఆర్ క్లినిక్‌ల ద్వారా వైద్యం అందించినట్లు ఆయన తెలిపారు.

వాలంటరీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

తంబళ్లపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో ఖాళీ అయిన మూడు వాలంటరీ పోస్టులకు అర్హు లైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఆనంద్‌కుమార్ విలేకరులకు తెలిపారు. కోసువారిపల్లె, కొట్టాల, పంచాలమర్రి వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఈనెల 25లోపు ఎంపడీవో కార్యాలయాన్ని ఇతర వివరాలకు సంప్రదించాలని కోరారు.

నియోజకవర్గంలో టీడీపీ విజయం ఖాయం

బి.కొత్తకోట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తిరిగి విజయకేతనం ఎగరవేసి మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని తంబళ్లపల్లె అసెంబ్లీ పోల్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తంబళ్లపల్లె ఇన్‌చార్జి బాధ్యతలు జి.శంకర్‌యాదవ్‌కు అప్పగించిన సందర్భంగా కుడుం శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైని కుడిలా కష్టపడాలని, మనకు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. తంబళ్లపల్లె నియోజక వర్గ ఇన్‌చార్జిగా మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్‌ను నియమించడం హర్షనీయ మని ఆయనను ఎంపిక చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండలఅధ్యక్షుడు నారాయణ స్వామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మస్తాన్, మండల టిడిపి ప్రెసిడెంట్ బంగారు వెంకటరమణ, దేవరింటి కుమార్, సుక్కు, షమీవుల్లా, రియాజ్ అల్లీఖాన్, శివ, భాస్కర్‌రెడ్డి, రెడ్డన్న, రంజిత్, నాగరాజు పాల్గొన్నారు.

ఎన్నికల హామీల్లో 95శాతం అమలు

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95శాతం అమలు చేసినట్లు ఎమ్మెల్యే నవాజ్ బాషా తెలిపారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 15వ వార్డు బాకావానితోట, మాలిక్ పంక్షన్‌హాల్ ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవరత్నాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకువెళ్లి లబ్ది దారులకు అవగాహన కల్పించారు. వార్డుల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వార్డులో మూడు రోజులుగా జరుగుతున్న గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యేకు వార్డు కౌన్సిలర్ పాకాల శంకరమ్మ, పాకాల హరిలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు మేస్త్రీ శ్రీనివాసులు, ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, నాయకులు పాల్గొన్నారు.

వాల్మీకుల ఎస్‌టి జాబితాపై ఆర్‌జిఎస్ నిరసన

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

వాల్మీకబోయలను ఎస్‌టి జాబితాలో చేర్చితే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్య క్రమాలు చేపడుతామని ఆర్‌జిఎస్ వ్యవ స్థాపక అధ్యక్షులు కోనేటి దివాకర్ తెలి పారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బోయ, వాల్మీకి కులాలను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ఏకసభ్య కమీషన్ ఏర్పా టు చేసి ప్రభుత్వానికి అందించాలని ప్రకటించడాన్ని నిరసించారు. ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనుల అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నా రని వారిని అభివృద్ధి వైపు నడిపించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. వాల్మీకులను ఎస్‌టి జాబితాల్లో చేర్చితే ఉద్య మాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, గంగాధర్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవరాయుల విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని వినతి

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

శ్రీకృష్ణదేవరాయుల విగ్రహ ఏర్పాటు కు సహకరించాలని బలిజసంఘం నాయ కులు శుక్రవారం ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు విన్నవించారు. రూరల్ మండలం బసిని కొండ-2 గ్రామ పంచాయితీలో బైపాస్ రోడ్డు పుంగనూరు రోడ్డు సర్కిల్ వద్ద విగ్రహం ఏర్పాటుకు గ్రామ పంచాయితీ తీర్మాణంతో స్థలం కేటాయించబడిం దన్నారు. ఈ స్థలంలో విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఆర్‌బికె ఛైర్‌పర్సన్ కత్తిరాజు బలిజ సంఘం నాయకులు ఉన్నారు.

టీబి కేంద్రం వైద్యాధికారిగా శ్రీధర్

మదనపల్లెక్రైం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో టీబి కేంద్ర వైద్యా ధికారిగా శ్రీధర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇదివరలో కురబలకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పనిచేసేవారు. శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ టీబి కేంద్రం వైద్యాధికారిగా వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ క్షయరోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మదనపల్లెక్రైం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

ప్రవీణ్ (ఫైల్)

రూరల్ మండలం 150వ మైలు వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో ఓ యవకుడు మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్రంగా గాయ పడ్డారు. రూరల్ పోలీసుల కథనం మేరకు వలస పల్లె పంచా యితీ నవోదయ కాలనీకి చెందిన ప్రవీణ్ కుమార్(20), హరి(26), అజయ్(24) విశ్వనాథ్(22)లు భవన నిర్మాణ కార్మికులు. నలుగురు కలసి రెండు ద్విచక్ర వాహనాల్లో పుంగనూరు మండలం ఈడిగపల్లెలో పనులు చేసేందుకు వెళ్ళారు. ఈ క్రమంలో పనులు ముగించుకొని రాత్రి తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. మార్గ మద్యంలో 150వ మైలు వద్ద ప్రవీణ్ హారిలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. వెనుకనే వుస్తున్న మిగతా ఇద్దరి వాహనం కిందపడి ఉన్న వాహనాన్ని ఢీ కొని బోల్లా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు తీవ్రంగా ఆయపడ్డారు. వీరిని గమనించిన స్థానికులు 108లో జిల్లా ఆసుపత్రికి తరలిం చారు. చికిత్సలు పొందుతూ ఆసుపత్రిలో ప్రవీణ్ పరిస్తితి విషమంగా మారడం తో మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న ప్రవీణ్ కుటుంబసభ్యులు, బంధు వులు ఆసుపత్రికి చేరుకొని బోరున విలపించారు. ఆయన మృతితో నవోదయ కాలనీలో విషాధచాయలు అలుము కొన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి నట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు.

దాడికి పాల్పడ్డ ఇద్దరిపై కేసు నమోదు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

ఆస్థి విషయమై జరిగిన గొడవలో రెండు రోజుల క్రితం వృద్ధుడిపై దాడికి పాల్పడ్డ ఇద్దరిపై శుక్రవారం మదనపల్లె రూరల్ పోలీసులు దాడికేసు నమోదు చేశారు. పోలీసుల కథంన మేరకు మదనపల్లె రూరల్ మండలం కొత్తవారిపల్లె పంచాయితీ పాళ్యంకొండలో దిగ ఊరులో కాపురం ఉంటున్న సిద్దప్ప(60)అదే గ్రామానికి చెందిన సురేష్, నాగరాజుకు ఆస్థి వివాదం గత కొంతకాలంగా నడు స్తొంది. ఈ క్రమంలో రెడు రోజుల క్రితం ఇరువురు వర్గాలు గొడవలు పడ్డారు. ఈ గొడవల్లో సిద్దప్పను తీవ్రంగా గాయపరిచారు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు ఎస్ఐ సుధాకర్ విచారణ చేపట్టి గాయపడిన వృద్ధున్ని ఆసుపత్రిలో చేర్చి చికిత్సలు అందించారు. అనంతరం సురేష్, నాగరాజులపై శుక్రవారం దాడికేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైతులను శాస్త్రవేత్తలుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం

వ్యవసాయ అధికారిణి మమతారెడ్డి

కలికిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

రైతులను చైతన్యపరిచి వారిని శాస్త్రవేత్తలుగా తయారు చేయడమే ప్రభు త్వ ముఖ్యధ్యేయమని కలికిరి మండలం వ్యవసాయ అధికారిణి జిఆర్.మమతారెడ్డి అన్నారు. శుక్రవారం పత్తేగడ పంచాయితీ చింతల వారిపల్లె గ్రామంలో పొలం బడి కార్యక్రమంలో భాగంగా ప్రయోగాత్మకంగా నూతన రకం అయిన టిసిజిఎస్ 1604 రకం వేరుశెనగ విత్తనాలను రైతులచే పంట వేయించడం జరిగింది. శుక్రవారం వేరుశెనగ రకాన్ని పంటకోత నిర్వహించడం జరిగింది. 5న5ఎంఎల్‌లో 8.600దిగుబడి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వేరు శెనగ సాగులో విత్తన మోతాదు. విత్తనశుద్ధి, ఎరువుల వినియోగం, పురుగు మందుల పిచకారి అంశాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎకరాకు 14బస్తాలు, అదే విధంగా ఒక హెక్టార్‌కు వర్షాధారం కింద 35బస్తాలు రైతులకు దిగుబడి రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయ కులు సాయిలోకేష్, రైతులు భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నారాయణపాల్గొన్నారు.

రిపబ్లిక్‌డే ఫెరడ్‌కు జేఎన్‌టియు విద్యార్థిని ఎంపిక

కలికిరి అక్టోబర్ 21 ప్రభాతవార్త:

ప్రీ రిపబ్లిక్‌డే ఫెరడ్‌క్యాంపు కలికిరి జేఎన్‌టియు కళాశాలలో ఈఈఈ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని హిమబిందు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సత్య నారాయణ తెలిపారు. ఈనెల 15న జేఎన్‌టియు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రీ రిపబ్లిక్‌డే ఫెరడ్ క్యాంపస్ సెలక్షన్‌లు జరిగాయి. ఈ ఎంపికల్లో విద్యార్తిని హిమబిందు ఎంపికయ్యారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అపర్ణ మాట్లాడుతూ విద్యార్థిని హిమబిందు మూడేళ్ళుగా జాతీయ సేవా పతకం కార్యకర్తగా సామాజిక సేవలు చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్‌లో గజరాత్‌లో జరిగే పదిరోజుల ప్రీ రిపబ్లిక్ ఫెరడ్‌లో విద్యార్థిని పాల్గొంటారని తెలిపారు. విద్యా ర్థిని హిమబిందును వైస్‌ప్రిన్సిపాల్ సుభాస్, అధ్యాపకులు అభినందించారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే సిఎం ధ్యేయం

జిల్లా వైద్య, విద్యా స్టాండింగ్ కమిటీ సభ్యులు పద్మజ

కలికిరి అక్టోబర్ 21 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సిఎం జగన్ మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశమని జిల్లా వైద్య,విద్యాస్టాండింగ్ కమిటీ సభ్య రాలు పద్మజ లోకవర్ధన్ అన్నారు. శుక్రవారం గుండ్లూరు పంచాయితీలో స్థానిక సర్పంచ్ సైపుల్లాతో కలసి ఫ్యామిలి డాక్టర్ కాన్సెప్టు ప్రోగ్రామ్‌ను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి 2వేల మంది జనాభాకు వైఎస్ఆర్ విలేజ్ క్లీనిక్‌లను ఏర్పాటు చేసి నెలకు రెండు పర్యాయాలు డాక్టర్, సిబ్బందిచే ప్రజలకు 67రకాల మందులు,14రకాల పరీక్షలు చేసి ప్రజలకు వైద్యసేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్య క్రమం లో మేడికుర్తి పిహెచ్‌సి వైద్యులు, పంచాయితీ కార్యదర్శి రెడ్డిరమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సారా కేసులో ఒకరు అరెస్టు

పీలేరు, కేవి.పల్లె, అక్టోబరు 21:

మండలంలోని వగళ్ల పంచాయతీ సుగాలి మిట్టలో ఎస్ఈబీ ఎస్సై లక్ష్మీ నరసయ్య, సిబ్బం ది శుక్రవారం దాడులు జరపడంతో 5లీటర్లు సారా నాగమునెమ్మ వద్ద ఉండటంతో ఆమెను అరెస్టుట చేసినట్లు ఎసైఈబీ అధికారులు తెలిపారు. ఈదాడులలో సిబ్బంది రాఘవయ్య, యోగానంద, లోకేష్, సుధాకర్, పరమే శ్వర్లుల పాల్గొన్నట్లు ఎస్సై తెలిపారు.

ఆలయాల పునర్మాణానికి రూ.కోటి మంజూరు

పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్త:

మండల పరిధిలోని తలపుల పంచాతీలో వెలసిన శ్రీమల్లేశ్వర స్వామి ఆలయ పునర్మ్మాణానికి రూ. కోటి ప్రభుత్వం మంజూరు చేసినట్లు దేవాదాయ జిల్లా అధికారి విశ్వనాధం తెలిపారు.

రాహుల్ గాంధీకి వినతిపత్రం ఇచ్చిన నజీర్ అహ్మద్

కడప ఏడురోడ్లు, అక్టోబరు 21, ప్రభాతవార్త:

భారత జోడో పాదయాత్రలో ఎమ్మిగ నూరు ఇన్‌ఛార్జి డీసీసీ మాజీ అధ్యక్షులు షేక్ నజీర్ అహ్మద్ పాదయాత్రలో రాహుల్ గాంధీని కలిసి మైనార్టీల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరి గింది. రాహుల్ గాంధీతో మాట్లాడుతూ ముందుగా భారతదేశ ఐక్యత కొరకు రాజ్యాంగ పరిరక్షణ కొరకు భారత్ జోడో పాదయాత్ర చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తరువాత ఏపీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని ప్రకటించినందుకు మరోసారి ధన్య వాదములు చెప్పారు. తరువాత మైనార్టీలకు సంబంధించి ముఖ్యంగా 2009లో ప్రకటించిన ప్రధాన మంత్రి 15 సూత్రాల పథకాన్ని బీజేపీ ప్రభుత్వం మార్కులు చేసి చాలా వరకు రాయితీలను తొలగించిందని మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2009లో ప్రకటించిన పథకాన్ని తిరిగి అమలు చేయాలని కోరారు. రాహుల్ గాంధీ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల పక్షాన ఉంటుందని చెప్పారు.

చెత్త పన్ను రద్దుకై జడ్‌పి ఎదుట సీపీఎం ఆందోళన

కడప ఏడురోడ్లు, అక్టోబరు 21, ప్రభాతవార్త:

నగరంలో చెత్త పన్ను, ట్రేడ్ లైసెన్స్, అడ్వర్టైజ్‌మెంట్ ట్యాక్స్ తక్షణమే రద్దు చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను డిమాండ్ చేశా రు. నగరంలో చెత్త పన్ను రద్దు చేయా లని డిమాండ్‌తో శుక్రవారం నాడు సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతున్న హాల్ దగ్గర ఆందోళన నిర్వ హించారు. నగరంలో ఇరిగేషన్ కార్యాలయం నుంచి జడ్జీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం జడ్పీ ఆఫీస్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీపీఎం కార్యదర్శి రామమోహన్ మాట్లాడుతూ కడప నగరంలో గత సంవత్సరం జూన్‌లో కౌన్సిల్ చేసిన యూజర్ చార్జర్ తీర్మా నాన్ని రద్దు చేస్తు న్నట్లు సంబంధిత మంత్రి ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చెత్త పన్ను, ట్రేడ్ లైసెన్స్, అడ్వర్టైజ్‌మెంట్ ట్యాక్స్ విధించడం వల్ల సామాన్య, మధ్య తరగతగి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సచి వాలయ సిబ్బంది బెదిరింపులకు పాల్పడి పన్నులు వసూలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. వెంటనే పురపాలక శాఖ మంత్రి చెత్తపన్ను, ట్రేడ్ ట్యాక్స్‌లను రద్దు చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్య క్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కామనూరు శ్రీనివాసులురెడ్డి, నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, నగర కమిటీ సభ్యులు ఓబులేసు, జమిల, షకీలా, భాజా బీ, షంషాద్, రమాదేవి, షాకీర, గోవిందు, వెంకట సుబ్బయ్య, షాకీర్, శివ, విజయ్, పవన్‌కల్యాణ్, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, అన్వర్, శ్రీను పాల్గొన్నారు.

ఏపీలో రాహుల్‌గాంధీ పాదయాత్ర విజయవంతం : నజీర్

ప్రొద్దుటూరు అక్టోబర్ 21, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిఎండి నజీర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ పాదయాత్రతో ఆంధ్ర ప్రదేశ్‌కు రాహుకాలం పోయి అమృత ఘడియ లు వచ్చాయని, ఆంధ్రప్రదేశ్ రాహుల్ గాంధీ పాదయాత్ర విజయవంతమైందని పేర్కొన్నారు. ఏపిలోని రాయదుర్గం, ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రా లయం నియోజకవర్గాల్లో 5 రోజులు సాగగా, ప్రజా స్పందన అపూర్వమని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని తెలిపారు. పిల్లలు, యువత, వృద్ధులు, మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, వికలాంగులు ఉత్సాహంగా పాల్గొన్నారని, కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నట్లు స్పష్టమైం దని, అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావా లన్న ప్రజల ఆకాంక్ష వ్యక్తం అయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తె ప్రత్యేక హోదా అమలు చేస్తా మని, పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ నిధులతో సత్వరమే పూర్తి చేస్తామని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో మరింత అభివృద్ధి చేస్తామని, గ్రామ పంచాయితీలు స్థానిక ప్రభుత్వాలకు 73,74 రాజ్యాంగ సవరణ చట్టాల మేరకు విధులు, నిధులు, అధికారాలు బదిలీ చేస్తామని రాహుల్ గాంధీ స్పష్టత ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర సచివాలయం (రాజధాని) నడి బొడ్డున ఉన్న అమరా వతిలోనే కొనసాగిస్తామని, అభివృద్ధి కార్యక్రమాలను అన్ని ప్రాంతాల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారని, ఆంధ్రప్రదేశ్‌కు పూర్వవైభవం వచ్చి నట్లే నన్నారు. భారత్ జోడో పాదయాత్ర విజయవంతం చేసిన ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జాతీయ రహదారుల ముఖ్య కార్యదర్శిని కలిసిన బిజేపి నాయకులు

కురబలకోట, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఫరీద్‌ఖాన్, బిజెపి సీనియర్ నాయకులు కాకర్ల విశ్వనాథ్‌లు కేంద్ర మంత్రివర్యులు కిషన్‌రెడ్డి, జాతీయ రహ దారులు ముఖ్యకార్యదర్శి గిరిధర్‌లను కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు బురకాయలకోట జామియా మసీదు స్థలం, అంగళ్ళు గ్రామంలో రైతుల సెటిల్‌మెంటు స్థలం జాతీయ రహదారుల అధికారులు మంజూరు చేసిన మూడు ప్రతిపాదనల్లో ఒక్క ప్రతిపాదనతో రైతులు, ప్రజలు అధికంగా నష్టపోతున్నారని, ప్రతిపాదనలను మార్చి అందరికి ఆమోదయోగ్యమైన ప్రతిపాదనలు మంజూరు చేయాల్సిందిగా విన్నవించారు. రోడ్లు, రవాణా జాతీయ శాఖామంత్రి నితిన్ గడ్కరీని కలవనున్నట్లు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగన్ ప్రభుత్వం కృషి

పీలేరు, కేవి.పల్లె అక్టోబరు 21, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రవేశ పెట్టిటన గడప గడపకు కార్యక్రమం పజ్రా సమస్లఉ పరిష్కరించడమే కాకుండా పేదవారి ఎదుగుదల ముఖ్య ఉద్దేశ్యం అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిఎ ారు. శుక్రవారం మండల పరిధిలో గోరంట్లపల్లె పంచాయతీలో జరిగిన గడప గడప కార్యక్రమంలో చింతలకు ప్రజలు నీరాజనం పలికారు.ఉదయం 6గంటలకు ప్రారంభమైన ఈకార్యక్రమం కురవపల్లె, బెస్తపల్లె, ఎర్రదొడ్డిపల్లె, సిబ ఆ్బల వారిపల్లె ఎస్టీ కాలనీ వడ్డిపల్లె తదితర ప్రాంతలలో ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లడమే కాకుండా వారి సమస్యలు కూడా తెలుసుకుని అప్పటికప్పుడు పరిష్కా రం చేయంచడం హర్షిందగ్గ విషయం ప్రజలు జగనన్న ఇళ్లు, రేషన్ కార్డులు, రద్దు అయ్యాయని వాటిని తిరిగి తమకు మంజూరు చేసేవిధంగా కషిచేయాలని పజ్రలు కోరడంతో అధికారులతో చర్చి ంచి సమస్యలను పరిష్కరించారు. కార్యమ్రంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, జడ్పీటీసీ గజ్జల శ్రుతి, పత్ర్యేక ఆహ్వానితులు ద్వారకనాధరెడ్డి, కార్పోరేషన్ డైరెక్టర్లు కారపాకుల భాస్కర్ నాయు డు, మాజీ జడ్పీటీసీ సభ్యులు జయరామ చంద్ర్యయ్య, గజ్జల శీనురెడ్డి, వ్యవ సాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, పీలేరు సర్పంచి షేక్ హబీబ్‌బాషా, వైసీపీ విద్యార్తి విభాగ కార్యదరి ్శ చక్రధర్ పాల్గొన్నారు.

మనిషి మనుగడుకు చెట్లే ప్రధానం

ఉత్తమ ఉపాధ్యాయురాలు పుష్పావతి

పీలేరు, కలకడ, అక్టోబరు 21 ప్రభాతవార్త

మానవ మనుగడతోపాటు జంతు వుల విన్యాసాలకు, వాతావరణ మార్పుకు చెట్టే ప్రధానమని ప్రభుత్

టపాసుల దుకాణాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

టపాసుల విక్రయ ప్రాంతాలను పరిశీలించిన తహసీల్దారు, సీఐ

టపాసు దుకాణాల యజమానులతో మాట్లాడుతున్న తహసీల్దారు మల్లిఖార్జునరెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు.

బద్వేలు అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :

దీపావళి పండుగ సందర్భంగా టపాసులు విక్రయించే దుకాణాల వద్ద దుకాణ యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకొని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తహసీల్దారు మల్లిఖార్జున రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నెల్లూరు రోడ్డు పోరుమామిళ్ళ బైపాస్ రోడ్డులో అధికారుల అనుమతులతో టపాసుల దుకాణదారులు ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను తహసీల్దారు మల్లిఖార్జున రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు పరిశీలించారు. దుకాణాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు చేసేందుకు వచ్చే ప్రజలకు పార్కింగ్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. టపాసుల విక్రయాల వద్ద అధికారుల అనుమతి పొందిన వారు మాత్రమే విక్రయాలు జరుపుకోవాలని, అనుమతులు లేకుండా విక్రయాలు జరిపితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. దుకాణాల వద్ద అగ్నిమాపక పరికరాలతో పాటు, నీటిని అందుబాటులో ఉంచుకోవాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పోలీసు సిబ్బంది, టపాసుల దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్‌కు ఎంపికైన రాజశేఖర్ రెడ్డి

బద్వేలు అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె గ్రామానికి చెందిన బిజివేముల నారాయణ రెడ్డి కుమారుడు రాజశేఖర్ రెడ్డికి శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ తరుపున డాక్టరేట్ ప్రధానం చేశారు. బిజివేముల రాజశేఖర్ రెడ్డి ప్రస్తుతం హైదరాబాదులోని ఫార్మా కంపెనీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన డిజైన్ సింథసిస్, బయోలాజికల్ ఎవల్యూషన్ ఆఫ్ నావెల్ హెటరోసైక్లిక్ కాంపౌండ్స్ అనే అంశంపై రూపొందించిన జర్నల్స్ అంతర్జాతీయ స్థాయిలో ప్రచురితం కావడంతో ఆయన పరిశోధనలను గుర్తించిన విశ్వ విద్యాలయం వారు డాక్టరేట్‌కు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.

అధికారం ఉందని మురిసిపోవద్దు

అన్న పేరు మార్చితే అదోగతే

రాజంపేటలో తెలుగుదేశం శ్రేణుల ఆందోళన

రాజంపేటలో ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటికి ఎన్‌టిఆర్ పేరు కొనసాగించాలని ఆందోళన చేస్తున్న టిడిపి నేతలు

రాజంపేట అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త

అధికారం ఉందని ఇష్టమొచ్చినట్లు నిర్ణయాలు తీసుకొనిపోతే జగన్ సర్కార్ మూల్యం చెల్లించుకోవడం తథ్యమని తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు. అధికారంలో ఉన్నామని వెనుకా ముందు చూడకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకొంటే అధికారం పోయిన తర్వాత అదే పరిస్థితి చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన అన్న నందమూరి తారక రామారావు పేరుతో ఏర్పాటు అయిన యూనివర్శిటికి పేరు మార్చడం వైకాపా సర్కారు దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. శుక్రవారం తెలుగుదేశంపార్టీ నాయకులు జాతీయ రహదారి వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటి పేరు మార్చినందుకు నిరసనగా ఆందోళన చేస్తున్న రిలే దీక్షలు శిబిరానికి ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం రిలే దీక్షా శిబిరంలో అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు అధ్యక్షతన జరిగిన ఆందోళనలో జగన్ సర్కారు తీసుకొన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రిలే దీక్షల శిబిరాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ సుధాకర్, గన్నే సుబ్బనరసయ్య, ఇడిమడకల కుమార్, కుసుమకుమారి, బాపనయ్యనాయుడు, గొల్లపూటి శివనారాయణచౌదరి, మల్లికార్జుననాయుడు, తుపాకుల అశోక్ కుమార్, జాషువా, అమ్మినేని అజయ్‌కుమార్, సంజీవరావు పాల్గొన్నారు.

పోలీసుల అమరవీరుల సేవలు మరువలేనివి

కొవ్వొత్తుల ర్యాలీలో ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి

కడప క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త:

నిరంతరం ప్రజల క్షేమం కోసం విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసుల సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, నగర మేయర్ కె.సురేష్‌బాబు పేర్కొన్నారు. అక్టోబరు 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీకి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ డీజీ స్థాయి నుంచి హోంగార్డు స్థాయి వరకు నిరంతరం ప్రజల రక్షణ కోసం పోలీసులు విధుల్లో ఉన్నారని, మీ కోసం మేమున్నామంటూ పోలీసు కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి మేమున్నామంటూ పెద్ద ఎత్తున స్పందించి ర్యాలీకి తరలివచ్చిన యువతకు కృతజ్ఞతలు తెలిపారు. కొవ్వొత్తుల ర్యాలీ కోటిరెడ్డి సర్కిల్ నుంచి ప్రారంభమై ఎస్పీ బంగ్లా, అంబేద్కర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండు మీదుగా ఎర్రముక్కపల్లె మహావీర్ సర్కిల్ వరకు సాగింది. ర్యాలీలో జిల్లా వ్యవసాయ సలహా మండలి జిల్లా ఛైర్మన్ శివప్రసాద్‌రెడ్డి, కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, దిశ డీఎస్పీ వాసుదేవన్, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ సుధాకర్, చిన్నచౌకు సీఐ అశోక్‌రెడ్డి, వన్‌టౌన్ సీఐ నాగరాజు, టుటౌన్ సీఐ సయ్యద్ హాసం, తాలూకా సీఐ ఉలసయ్య, రిమ్స్ సీఐ సదాశివయ్య, ఆర్ఐలు శ్రీనివాసులు, సోమశేఖర్ నాయక్, జార్జి, వీరేష్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, విద్యార్థిని విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సెంట్రల్ ల్యాబ్ ఏర్పాటుకు సన్నాహాలు

పులివెందుల రూరల్, అక్టోబరు 21, ప్రభాతవార్త :

పులివెందుల ఏపీకార్ల్‌లో సెంట్రల్ ల్యాబ్ ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా శుక్రవారం పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, సీఈవో రమణారెడ్డిలు కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. రాష్ట్రంలో మొదటిసారిగా సెంట్రల్ ల్యాబ్‌ను పట్టణంలోని ఏపీకార్ల్‌లో ఏర్పాటు ఏచయనున్నారు. ఇక్కడ ద్రవ పదార్థాలను టెస్టింగ్ చేసి నాణ్యత నిర్ధారణ చర్యలు చేపట్టవచ్చునని వారు చెప్పారు.

రైతుల అభివృద్ధికి పాటుపడాలి

శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్టనర్ పత్తిరాజాగారి కృష్ణమూర్తి



మాట్లాడుతున్న శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్టనర్ పత్తిరాజాగారి కృష్ణమూర్తి

బద్వేలు అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :

మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పబ్బతి చంద్రశేఖర్ రైతుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్టనర్స్ పత్తిరాజాగారి కృష్ణమూర్తి, పబ్బతి సత్యనారాయణ, హజరత్, మెంటా ప్రసాద్, చిందుకూరి సుధాకర్, కొప్పరపు సురేష్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్టనర్స్ పబ్బతి చంద్రశేఖర్ వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా నియమితులు కావడం సంతోషకరం అన్నారు. రైతుల అభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని, అనంతరం వారు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

వైభవంగా అమ్మవారికి విశేష పూజలు

ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు.

బద్వేలు అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి శుక్రవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాసవీ అమ్మవారికి అష్టదళ పీఠంపై 102 వెండి పుష్పాలతో విశేష పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మీ, ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు దేవతి లలిత, దొంతంశెట్టి శిరీష, కొండపల్లి నవ్య, పేర్ల కళ్యాణి, వల్లకొండు శారద, సుభాషిణి, గొల్లమందల శ్రీదేవి, బచ్చు పార్వతి, కనమర్లపూటి శ్రీదేవి, ముచ్చర్ల సుజాత, గొంట్లా కుమారితో పాటు పలువురు మహిళల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ చంద్రశేఖర్, బెస్తవేముల శ్రీనివాసులు, యల్లనూరు రమణ, కనిశెట్టి రమేష్ బాబుతో పాటు పలువురు కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

హస్తివారిపల్లెలో కుంకుమార్చన

రాజంపేట అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవసానం హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమాన్ని స్థానిక రామాలయంలో నిర్వమించారు. వేద పండితులు యోగీశ్వరస్వామి శాస్త్రోక్తంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని మహిళా భక్తులచే చేయించారు. అనంతరం గ్రామ ఉపసర్పంచ్ వెంకటరాజు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అసిస్టెంట్ గోపిబాబు, ధర్మాచార్యులు గంగనపల్లె వెంకటరమణ, గ్రామ పెద్దలు బ్రహ్మరాజు రామచంద్రరాజు, వెంకటరాజు, మల్లికార్జునరాజు తదితరులు పాల్గొన్నారు.

సరఫరా కాని రేషన్ బియ్యం

పంపిణీ పూర్తి కాకుండానే నిలిపివేత

బ్యాక్‌లాగ్ కింద డీలర్ల దగ్గర స్టాక్ - రేషన్ అందక బాధితుల గగ్గోలు

మా చేతుల్లో ఏమి లేదంటున్న అధికారులు

చిట్వేలి, అక్టోబరు 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేపపెట్టిన ఇంటి వద్దకే రేషన్ బియ్యం పథకం అక్టోబరు నెలకు చిట్వేలి మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో రేషన్ అందక పలు విమర్శలకు దారి తీసింది. జిల్లా స్థాయిలో ఉన్న స్టేజ్-1, స్టేజ్-2 రేషన్ పంపిణీదారులు జాప్యం చేయడంతో మండల, గ్రామ రేషన్ డీలర్లకు అక్టోబరు నెలకు సంబంధించిన బియ్యం సెప్టెంబరు నెలాఖరులో అందాల్సి ఉండగా జాప్యంతో అది కాస్తా అక్టోబరు 14, 15 తేదీలకు డీలర్లకు చేరడం, ఎండియు ఆపరేటర్లు రెండు, మూడు రోజుల వ్యవధిలో బియ్యాన్ని పంపిణీ చేయలేక చేతులెత్తేశారు. అధికభాగం పంపిణీ ఉందని ఎండియు ఆపరేటర్లు మండల రెవెన్యూ అధికారులకు విన్నవించినప్పటికి పంపిణీ కాలపరిమితి పొడిగించక ముగించడంతో మిగిలిన బియ్యం బ్యాక్‌లాగ్ కింద చూపడం బియ్యం మాత్రం అర్హులకు అందకపోవడం అన్నీ జరిగిపోయాయి. మండల పరిధిలో జీరో శాతం రేషన్ పంపిణీతో 2 గ్రామాలు. కొద్ది శాతం పంపిణీతో నాలుగు గ్రామాలు నిలిచాయి. వాటిలో రాజుకుంట 494 కార్డులకు గాను 144 కార్డులకు, మైలపల్లె 564 కార్డులకు గాను 211 కార్డులకు, తిమ్మాయగారిపల్లె 361 కార్డులకు 27 కార్డులకు, చిట్వేలి గ్రామం 492 కార్డులకు 217 కార్డులకు మాత్రమే రేషన్ బియ్యం అందగా అగ్రహారం 431 కార్డులకు, గుడ్లవారిపల్లె 343 కార్డులకుగాను జీరో శాతం పంపిణీ జరిగాయి. కాగా పైన పేర్కొన్న గ్రామ ప్రజలు శుక్రవారం రెవెన్యూ అధికారి మురళీకృష్ణను కలిసి తమకు అక్టోబరు నెల రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని విన్నవించుకన్నారు. అయితే మా చేతుల్లో ఏమీ లేదన్నట్లు మండల రెవెన్యూ అధికారులు వ్యవహరించారు.

పార్టీ కార్యకర్త మృతి పట్ల సంతాపం

చిన్నమండెం, అక్టోబర్ 21ప్రభాతవార్త:

చిన్నమండెం మండలం దిగువ గొట్టివీడుకు చెందిన వైఎస్సార్ సిపి కార్యకర్త చంద్ర గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డిలు శుక్రవారం దిగువగొట్టివీడులో చంద్ర భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అతని మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పరామర్శ : దిగువ గొట్టివీడుకు చెందిన వైఎస్సార్ సిపి కార్యకర్త ఆవలకుంట రామకృష్ణకు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు విరిగి శస్త్ర చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి పొందుచున్నారు. రామకృష్ణను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డిలు పరామర్శించి ఆరోగ్య స్థితిగతులుపై ఆరా తీశారు.

గ్రామ సమస్యలుపై ఆరా : దిగువ గొట్టివీడు గ్రామ సమస్యలుపై శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు ఆరా తీశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. సర్పంచ్ పుల్లగూర వెంకటరమణ, ఎంపిటిసి నరసయ్య స్వామి, నాయకులు కంబెల్లె రమణయ్య, కత్తి ఆంజనేయులు, హేమనాథ రెడ్డి, విశ్వనాద రెడ్డి, నజీర్ అహమ్మద్, లోకేష్ సూరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు మరింత చేరువుగా ప్రభుత్వ వైద్యం

ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల ప్రారంభంలో చెవ్వు శ్రీనివాసులరెడ్డి

చిట్వేలి, అక్టోబరు 21 ప్రభాతవార్త

గ్రామీణ ప్రజలకు మరింత చేరువుగా వైసిపి ప్రభుత్వం 'ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు' ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం మండల పరిధిలోని నాగవరం సచివాలయం నందు ఈ వైద్యసేవలను వైద్య బృందంతో కలిసి ప్రారంభించారు. పంచాయతిలోని ప్రతి ఆరోగ్య కేంద్రానికి నెలకు 2 సార్లు 14 పరీక్షలు, 67 రకాల మందులతో ప్రజలందరికి అందుబాటులో వైద్యసేవలు అందుతాయని ఆయన అన్నారు. తహశిల్దారు మురళీకృష్ణ, ఎంపిడిఓ మోహన్‌లు మాట్లాడుతూ గర్భిణులకు, చిన్న పిల్లలకు, సాధారణ వ్యాధులకు టెలి మెడిసిన్ ద్వారా అనుభవజ్ఞులైన డాక్టర్‌లతో ఫోన్ ద్వారా మాట్లాడి సలహాలు, సూచనలు, మెరుగైన వైద్యం అందిస్తారని అన్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ శివప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ 10 మంది వైద్య బృందంతో పలు రకాల పరీక్షలు, మందుల పంపిణీతో పంచాయతీల ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి ఆరోగ్య సేవలను 104 వాహనం ద్వారా అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వైద్యులు సాభితుల్లా బాషా, హెల్త్ ఆఫీసర్ విజయకుమార్, సరోజమ్మ, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొనగా గ్రామ ప్రజలు పెద్దఎత్తున వైద్యసేవలను ఉపయోగించుకున్నారు.

యంత్రాలతో రెడ్డివారికుంటలో భారీగా మట్టి తరలింపు

- నిబంధనలకు తిలోదకాలిచ్చిన అధికారులు

ఓబులవారిపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం రెడ్డివారికుంటలో మట్టి అక్రమార్కులు యథేచ్ఛగా యంత్రాలతో మట్టిని తరలిస్తున్నారు. రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు ఇటుకల వ్యాపారం తదితర వాటి కోసం మట్టి మాఫియా విస్తారంగా మట్టిని తరలిస్తున్నారని ప్రజలు అంటున్నారు. దీన్ని నివారించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. కొన్ని చోట్ల పొలాలకు మట్టి తోలుకోవాలని అనుమతులు కోరినా పట్టిపట్టనట్లు ఉన్నారని ప్రస్తుతం వీరి స్వలాభాలకు వ్యాపారుల కోసం మట్టి మాఫియా చెలరేగిపోతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు భారీ ముడుపులు తీసుకొని తెలిసీ తెలియనట్లు, చూసీ చూడనట్లు ఉన్నారని విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు పర్యవేక్షించి అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

చెవిటి - మూగ విద్యార్థులకు రెండవ విడత డిగ్రీ ప్రవేశాలు : డాక్టర్ దౌలత్‌ఖాన్

వైవీయూ, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

హెలన్ కెల్లర్ కళాశాలలో చెవిటి, మూగ (బధిరుల) రెండవ విడత డిగ్రీ ప్రవేశాల ఈనెల 24 తేది వరకు అవకాశం ఉందని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దౌలత్ ఖాన్ తెలిపారు. విద్యార్థులకు బి.కాం జనరల్, బి,ఎ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఎపిఎస్‌సిహెచ్ఇ వారి ఓఎండిసిలో ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. పెండింగ్ సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ఈ నెల 24 నుండి 27వ తేది లోపు చేసుకోవాలని, వెబ్ ఆప్షన్ 28 నుండి 31 తేదిలోపు చేసుకోవాలని తెలియజేశారు. సీట్ల కేటాయింపు నవంబర్ 3 తేది ఉంటుందని అదే విధంగా నవంబర్ 7న తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

ఎమ్మెల్సీని సత్కరించిన మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్

ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డిని సత్కరిస్తున్న మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ సుబ్బారెడ్డి.

బద్వేలు అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :

మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్‌గా నాగం సుబ్బారెడ్డికి అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డిలను శుక్రవారం మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పార్టీలో తన సేవలను గుర్తించి తనకు మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్‌గా అవకాశం కల్పించడం సంతోషకరం అన్నారు. రైతుల సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూపరాంపేట శివాలయం ఛైర్మెన్ మదకల రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

విత్తనాల పంపిణీ

కొండాపురం, అక్టోబరు 21, ప్రభాతవార్త :

కొండాపురం మండలంలోని టి.కోడూరు రైతు భరోసా కేంద్రంలో కోడూరు ఎంపీటీసీ రామమునిరెడ్డి చేతుల మీదుగా రైతులకు 25శాతం రాయితీపై బుడ్డశనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ఓబుళేసు మాట్లాడుతూ కొండాపురం మండలానికి 1577 క్వింటాళ్ల శనగలు మంజూరు చేశారని తెలిపారు. కావల్సిన రైతులు వారి గ్రామ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రమేష్, వీఏఏ అవినాష్, రైతులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటి వాలీబాల్ పోటీల్లో అన్నమాచార్య విద్యార్థినుల ప్రతిభ

సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపిన సుష్మిత, నిర్మల

రాజంపేట అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త

చిత్తూరు జిల్లాలోని శ్రీ విద్యా నికేతన్‌లో జెఎన్‌టియు అనంతపురం పరిధిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో అన్నమాచార్య ఇంజనీరింగ్ విద్యార్థినులు వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటారు. దీంతో అన్నమాచార్య కళాశాలకు చెందిన సిఎస్ఇ స్టూడెంట్ పి.సుష్మిత, ఎంసిఎ స్టూడెంట్ పి.నిర్మల కేరళలోని కొటాయంలో జరగనున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు సుష్మిత, నిర్మల విద్యార్థినులను శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, ఎఐటిఎస్ వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డిలు అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జి.నాగముణి, ఆర్.శాంతకుమారి పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే వైద్య సేవలు

- విజయ్ సాగర్ రెడ్డి

వీరబల్లి, అక్టోబర్ 21ప్రభాతవార్త:

పల్లె ప్రజల ముంగిటకు వైద్య సేవల్ని తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాజంపేట నియోజకవర్గ వైసిపి నాయకులు గాలివీటి విజయసాగర్‌రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పెద్దవీడు పంచాయతీలో ఏర్పాటు చేసిన విలేజ్ క్లినిక్‌ను వారు ఎంపిపి రాజేంద్రనాథరెడ్డి, యువనేత వీరనాగిరెడ్డి స్థానిక మండల వైద్యాధికారి ప్రదీప్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ప్రజారోగ్యానికి మన ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని నాయకులు, కార్యకర్తలు ప్రజల దృష్టి ఈ విషయాన్ని తీసుకెళాలలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి తదితరులు

పోలీస్‌లు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

రాయచోటి టౌన్.అక్టోబర్ 21 ప్రభాతవార్త

విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్ అమరవీరులు సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాయచోటిలోని వైఎస్సార్‌సిపి కార్యాలయంలో అమరవీరుల స్థూప చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్ అనే పదానికి సేవ, త్యాగం, గంభీరం, తెగువకు పర్యాయ పదాలన్నారు. 1959 అక్టోబర్ 21న జరిగిన దురదృష్ట సంఘటన గుర్తు చేసుకుంటూ వారి త్యాగాలను స్మరణం చేసుకోవడం కోసం ప్రతి ఏటా ఈ రోజున పోలీస్‌ల అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఏ అన్యాయం జరిగినా, ఏ ఆపద కలిగినా ప్రజలకు ముందుగా గుర్తొచ్చేది పోలీస్ అని, పోలీస్ లేని సమాజాన్ని ఊహించలేమని, శాంతిభద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. విపత్కర పరిస్థితుల్లో వారు కుటుంబాలకు సైతం దూరంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్న పోలీస్ వ్యవస్థపై ఎంతో గౌరవం ఉందన్నారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. అమరులైన పోలీస్‌కు జోహార్లు అంటూ శ్రీకాంత్‌రెడ్డి నినదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, వైఎస్ఆర్‌సిపి నాయకులు హబీబుల్లా ఖాన్, కోడి శ్రీనివాసులు రెడ్డి, ఎస్ఐ రఫీ, గౌస్‌ఖాన్, అల్తాప్, ఎంపీటిసి శ్రీధర్‌రెడ్డి, కోఆప్షన్ ఆసీఫ్, తప్పెట్ల సుబ్బారెడ్డి, తబ్రేజ్‌